


ప్రశాంతంగా ముగిసిన రెండో దశ స్థానిక ఎన్నికలు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 15 డిసెంబరు , 2025 | పేజీలు : 04



# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిద్దాం

పలు గ్రామాలలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్, ఎమ్మెల్సీ సత్యం ప్రచారానికి అద్భుత స్పందన

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మండలం లోని పడమటి పల్లి, యల్లారెడ్డిబావి, పడమటిపల్లి పొత్లావత్‌తండా, తూర్పుపల్లి గ్రామాల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంలు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తారని, తన పూర్తి సహకారం ఉంటుందని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తెలివిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు పల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.




దామరచర్ల కేంద్రం

# పిఒకు షోకాజ్ నోటీసు

ఒక బూత్‌లో ఎక్కువ మంది ఓటర్లు ఉండడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

# సూర్యాపేట జిల్లాలో 89.55 శాతం

ప్రశాంతంగా ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు

అధికార కాంగ్రెస్ వైపే ఓటర్ల మొగ్గు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో ఆదివారం జరిగిన రెండవ విడత పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 8 మండలాల పరిధిలో అధికారులు ఎన్నికలు నిర్వహించారు. వీటిలో సూర్యాపేట నియోజక వర్గంలోని చివ్వెంల, పెన్‌పహాడ్, కోదాడ నియోజక వర్గంలోని అనంతగిరి, చిలుకూరు, కోదాడ రూరల్, మోతె, మునగాల, నడిగూడెం మండలాలు ఉన్నాయి. ఈ మండలాల పరిధిలో మొత్తం 181 గ్రామపంచాయతీలు 1628 వార్డులు ఉండగా ఇందులో 23గ్రామ పంచాయతీ లకు సర్పంచ్‌లు, 339వార్డులకు అభ్యర్థుల ఏకగ్రీవంగా ఎన్నకయ్యారు. మరో రెండు నామినేషన్లు తిరస్కరణకు గురికాగా దీంతో 158 సర్పంచ్, 1287వార్డులకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఇందులో సర్పంచ్ అభ్యర్థులుగా 493మంది వార్డు పరిధిలో 3224మంది బరిలో ఉన్నారు. మొత్తం 2,35,137 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 1,14,8 03, స్త్రీలు 1,20,326, ఇతరులు 8 మంది ఉన్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం రెండు గంటల నుండి అధికారులు ఓట్ల లెక్కింపును మొదలుపెట్టారు. మొదట పోలైన ఓట్లను వార్డుల వారీగా విభజించి బ్యాలెట్ పేపర్లను కట్టలుగా కట్టి లెక్కింపు చేపట్టారు. అనంతరం వార్డుల వారీగా గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించారు. ఈ ప్రక్రియ ముగిసిన తరువాత సర్పంచ్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు చేపట్టారు. రాత్రి పొద్దుపోయేంత వరకు ఓట్ల లెక్కింపు అధికారులు కొనసాగించారు. ఓట్లు తక్కువగా ఉన్న గ్రామ పంచాయితీల ఫలితాలను సాయంత్రం 5 గంటల నుండి వెల్లువడ్డాయి. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్‌పి కె నరసింహ లు ఎన్నికలు జరుగుతున్న ఆయా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళీని పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల వైపే మొగ్గు చూపిన ఓటర్లు రెండవ విడత ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థుల వైపే మొగ్గు చూపారు. అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందారు. సూర్యాపేట నియోజక వర్గంలోని చివ్వెంల, పెన్‌పహాడ్ మండలంలో 60 శాతానికి పైగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించగా కోదాడ నియోజక వర్గంలో 70 శాతానికి పైగా కాంగ్రెస్, సిపిఐ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులు విజయ బావుటా ఎగురవేశారు.

# సిపిఐ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోద శ్రీరాములు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని సిపిఐ అభ్యర్థులు బరిలో ఉన్న సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోద శ్రీరాములు విస్తృత పర్యటన చేసి అభ్యర్థుల గెలుపును ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై ప్రజల కోసం ఎల్లప్పుడూ పనిచేసేది సిపిఐ అని ఆయన అన్నారు. సిపిఐ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి మామిళ్ల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

**సిపిఐ సీనియర్ నాయకుడిని పరామర్శ..** మండలంలోని చిల్లాపురం గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు మేకల రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హార్ట్ స్టంట్ వేసుకొని విశ్రాంతిలో ఉన్న ఆయనను గోదా శ్రీరాములు పరామర్శించారు.





## ప్రజా సమస్యలపై పోరాడే నాయకులనే గెలిపించండి

**ప్రజాపక్షం/మోటకొండూరు :** ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే నాయకులనే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోద శ్రీరాములు అన్నారు. ఆయన ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమేష్‌లతో కలిసి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, మోటకొండూరులలో సిపిఐ సర్పంచ్, వార్డు సభ్యులకు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుస్మని హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డి, పైల్ల రామ్ రెడ్డి, పశువుల నరసింహ, మంచాల రాధమ్మ, బొడిగె సుదర్శన్, మంచాల పద్మ, మంచాల మాధవి, దూసెట్టి అండాలు, బండి జానమ్మ, ఆడెపు నరేష్, మల్లేష్, పాండు, బాలరాజుపాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన ఇడికూడ సర్పంచ్

**ప్రజాపక్షం/చండూరు:** ఇటీవల ఇడికూడ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన పాల్వాయి రమాదేవి ఆదివారం హైదరాబాద్‌లో మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇడికూడ గ్రామానికి నూతన సర్పంచ్‌గా గెలుపొందిన పాల్వాయి రమాదేవిని ఎంఎల్‌ఎ రాజగోపాల్‌రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్వాయి శ్రవణ్ కుమార్‌రెడ్డి, పాల్వాయి శంతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని జేతురంతండా గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన భూక్య సంతోష్ నాయక్‌ను, ఉపసర్పంచ్ భూక్య సక్కు బాయ్, వార్డు మెంబర్ భద్రు నాయక్, నరేష్ నాయక్, మంజుల బాయ్‌లను అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఈ విజయం నిజమైన ప్రజలు అందించిన విజయమని, పనిచేసే నాయకుడికి పట్టంకట్టిన జేతురం తండాగ్రామ ప్రజలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటుపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తండ గౌరవ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలోనే అభివృద్ధి :రవీంద్రనాయక్

**ప్రజాపక్షం/డిండి;** బిఆర్‌ఎస్ చీఫ్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు గ్రామాల్లోని ఓటర్లంతా పునర్ ఆకర్షితులవుతున్నారని, కేసీఆర్ హాయాంకే మళ్లీ జై కొట్టేందుకు ఓటర్లు సిద్ధమయ్యారని బిఆర్‌ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. ఆదివారం డిండి మండలం కాటికబండతండాలో, కందుకూరు గ్రామంలో బిఆర్‌ఎస్ అభ్యర్థులకు మద్దతుగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు కొర్ర లక్ష్మి బద్యానాయక్, శ్రీకాంత్, ఉప్పుగంటి ప్రశాంత్‌రావు, గొడుగు మల్లేష్, రాజు, సైదులు, కొండలు, సైదులు, ప్రవీణ్, సైదులు పాల్గొన్నారు.



## బడక వెంకన్న గెలుపునకు సిపిఐ ప్రచారం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బడక వెంకన్న కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర గ్రామంలో గడపగడప ప్రచారంలో భాగంగా ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పరిష్కారం దిశగా కృషి చేసేందుకు తన వంతుగా కష్టపడి ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్ళి, రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు మంచి అవకాశం ఉందని గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు గ్రామ ప్రజలు ఆశీర్వదించి సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బడక వెంకన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, అభ్యర్థి బడక వెంకన్న, నాయకులు రవి, సోమన్న, సీమోను, పృథ్వి పాల్గొన్నారు.

## ఆర్కే హాస్పిటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 128వ ఉచిత మెగా వైద్య శిబిరం భువనగిరి పట్టణంలోని పహాడీ నగర్ శ్రీ ఆర్కే హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు భువనగిరి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా బీపీ షుగర్, న్యూరోపతి, బిఎండి పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు బిపి, షుగర్, న్యూరోపతి బిఎండి మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం వల్ల వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరం నందు శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత జనరల్ పిజిషియన్ డాక్టర్ చావా రాజ్ కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ చావా అశ్లేష, హాస్పిటల్ ఇంచార్జ్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 100 మదికి పైగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు హాస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భరత్ గౌడ్ పూజలు



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నార్కట్ పల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో సర్పంచ్ గా గెలుపొందిన జేరిపోతుల భరత్ గౌడ్ స్థానికంగా గురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాకులు గురిజ అశోక్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులుఅర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహ చార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ కాశీ విశ్వేశ్వర స్వామి కాళి మాత ఆంజనేయ స్వామి కాళభైరవ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ జేరిపోతుల భారత్ మాట్లాడు తూ ఎన్నికల ముందు అమ్మవారి దగ్గర వచ్చి నేను గెలిస్తే మెన్ రోడ్ నుంచి సి.సి రోడ్డు , డ్రైనేజి వాటర్ కాలువా వేరే మార్గం గుండా వేర్పాటు చేస్తానన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో నేను గెలిసాను ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారం తో ఈ పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సహాయ అర్చకులు మణికంఠ చార్యులు,విక్రమ శర్మ,నవీన్ శర్మ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీను వడ్డెగొని రామలింగం రమ్య దంపతులు గురిజ రామ చంద్రులుక్రాంతి బండారు గణేష్ ఉపేందర్ మహేష్ పాల్గొన్నారు.

## నా జీవితాంతం రుణపడి ఉంటా

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మేటి చందాపురం,(ఇందుర్తి) గ్రామ ప్రజలకు శుక్రవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పదం రవికి 435 ఓట్లు , సమీప అభ్యర్థి ఏరుకొండ అబ్బయ్యకు426 ఓట్లు రాగ 9 ఓట్ల మెజార్టీతో గెలిపించినందుకు నాజీవితాంతం రుణపడి ఉంటానని గ్రామాన్ని అభివృద్ధి పదములో తీసుకు వెళ్ళటానికి నా వంతుగా కృషి చేస్తానని మీరు నాపై నమ్మకం ఉంచి 9 ఓట్ల మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు జంగిలి రవి,పందిరి యాదగిరి,కుంభం నరసింహారెడ్డి,వారాల రాజు,నాగ బండి మురళి,నాగ నరసింహా ఉన్నారు.

## కోదాడ మండలంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు వీరే



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** గ్రామ పంచాయితీలకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో కోదాడ మండలంలో విజయం సాధించిన ఆయా గ్రామ సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. అల్వాలపురం పోతురాజు సత్యనారాయణ (సిపిఐ), రామలక్ష్మిపురం గంగిరెడ్డి తులసమ్మ (కాంగ్రెస్), కూచిపూడితండ హాజీనాయక్ (కాంగ్రెస్), భీక్యతండ బానోత్ ఝాన్సీ (కాంగ్రెస్), మంగళ్‌తండ ధరావత్ బాబ్జి (బిఆర్‌ఎస్), రెడ్లకుంట పోలంపల్లి కుటుంబరావు (కాంగ్రెస్), తొగర్రాయి లిక్కి గురవమ్మ (కాంగ్రెస్), నల్లబండగూడెం అల్సకాని భవాని శరభయ్య (కాంగ్రెస్), ఎర్రవరం రావుల భవాని (కాంగ్రెస్), అడ్లూరు గువ్వల శిరీష (కాంగ్రెస్), దొరకుంట పాలకి సురేష్ (కాంగ్రెస్).



## వార్డు మెంబర్లను సన్మానం

**ప్రజాపక్షం/చండూరు:** ఇటీవల జరిగిన బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ వార్డు మెంబర్‌గా పోటీ చేసిన తలారి ముత్తయ్య , కొండ్రెడ్డి వెన్నెల సాయి కుమార్ వార్డు మెంబర్లుగా గెలుపొందారు. వారిని ఆదివారం బంగారిగడ్డ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లె నర్సింహ్మ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య , మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య , మండల పార్టీ కార్యవర్గ సభ్యుడు కర్నాటి వెంకటేశం , మాజీ జడ్పిటిసి మాదగోని విజయలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు బోయపల్లి బిక్షమయ్య, జంగయ్య , పల్లె శంకరయ్య, జక్కలి పరమేష, మాదగోని అరుణ్ గౌడ్, మాదగోని శ్రీశైలం ,కొండ్రెడ్డి సాయి, కాటపల్లి శ్రీను, బోయపల్లి లింగయ్య ,పల్లె లక్షకోటి, కొండ్రెడ్డి రమేష్ , వెంకటేశం పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** భారతదేశ ప్రజాస్వామ్య దేశం అని ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలే ఇక్కడ ఉంటాయని, ఈ దేశంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని అదే విషయం రాజ్యాంగంలో స్పష్టంగా తెలియజేస్తుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 2025 స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అది రాజ్యాంగం, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ మనకు ఇచ్చిన హక్కు అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కుల, మత, వర్గ, లింగ, ధనిక, పేద బేదం లేకుండా ప్రతి ఒక్కరికి ఓటును వినియోగించుకునే హక్కును కల్పించారని అన్నారు.

## రజిత జంగారెడ్డి ముమ్మర ప్రచారం



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం వావిల్‌కోల్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పేర్వాల రజిత జంగారెడ్డి ఆదివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఉదయం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి వావిల్‌కోల్, వడ్డెరగూడెం, రుద్రాయిగూడెం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలిసి ప్రజలందరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, మాజీ ఎంపిటిసి ఓర్సు అంజయ్య, సత్తిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, ఓర్సు ముత్యాలు, సురేష్, సుధాకర్‌రావు, సోకయ్య, మోహన్‌రెడ్డి, యాదవరెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

## శ్రీ పంచకుండాత్మక శతచండీయాగం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో శుభోదయం ఫంక్షన్‌హాల్‌లో లోక క్షేమం కోసం బ్రహ్మశ్రీ తంగిరాల నాగేంద్రశర్మ, క్రూనేటి రాధాకృష్ణశర్మ మిత్ర బృందం ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలో ఆదివారం మహాఛండీ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము నుంచే విఘ్నేశ్వర పూజ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, నవ చండీ పారాయణాలు, మహా చండి హోమం, పూర్ణాహుతి ఘనంగా నిర్వహించి భక్తులందరికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు.



## మేరు సంఘం అధ్యక్షులుగా పార్వతమ్మ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మేరు సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షులుగా వెన్న పార్వతమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షురాలిగా దికొండ సంధ్యారాణి, కొక్కు స్వాతి, కోశాధికారులుగా తాళ్ల నందిని, శ్రవణ్, సలహా అధ్యక్షులుగా దోమకొండ నవీన్, రాచర్ల హరి, గౌరవ అధ్యక్షులుగా దీకొండ మోహన్‌రావు, సత్యనారాయణ, సుదర్శన్, రాపర్తి శ్రీనులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో చంద్రకళ, రాణి, పానుగంటి వీరేశం, లక్ష్మీ నారాయణ, సతీష్, అరవింద్, సైదులు, మల్లీశ్వరి, సత్తమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, వార్డ్ మెంబర్లు మొత్తం బిఆర్ఎస్ గెలుపు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : మండలంలోని తాజ్పూర్ గ్రామంలో సర్పంచు, వార్డు మెంబర్లు మొత్తం బీఆర్ఎస్ పార్టీ వారే గెలుపొందారు. అందరూ బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడంతో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్‌కు ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థి దశ లోనే గ్రామ సర్పంచ్‌గా ప్రత్యూష



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : మండలంలోని తొండల్వాయి గ్రామానికి చెందిన యువతి చింత ప్రత్యూష అరుదైన ఘనత సాధించారు. గుంటూరులోని ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చర్‌లో బిఎస్‌సి అగ్రికల్చర్ చదువుతుండగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో తన స్వంత గ్రామంలో రిజర్వేషన్ పరంగా గ్రామానికి సేవ చేయ దానికి వచ్చిన అవకాశాన్ని స్వాగతించింది. సేవా గుణంలో వారసత్వంగా గ్రామాభివృద్ధి ధ్యేయంగా పంచాయతీ ఎన్నికల బరిలో నిలబడడంతో గ్రామ ప్రజలు ఆమె ధైర్యానికి దాసోహం మంటూ గట్టిగ పోటీ ఉన్న గ్రామ సర్పంచ్‌గా పట్టాం కట్టారు.

## రెండవసారి సర్పంచ్‌గా గెలిచిన కాటిక జంగయ్య

**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరి మండలం బండసోమవారం గ్రామంలో రసవత్తరంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కాటిక జంగయ్య విజయం సాధించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నానం కృష్ణ పైన జంగయ్య విజయం సాధించారు. 2006లో జరిగిన ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిచిన జంగయ్య గ్రామ అభివృద్ధికి పాటు పడ్డారు. సరిగ్గా సుమారు 20 సంవత్సరాల తర్వాత మళ్లీ సర్పంచిగా విజయం సాధించి ప్రజల ఆదరణ చూరగొన్నారు.



# మండలంలో గెలుపొందిన సర్పంచ్‌లు







**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : మండలంలోని ఆకుతోటబావి తండా గ్రామ సర్పంచ్‌గా కేతావత్ నరేందర్, అనాజిపురం గ్రామ సర్పంచ్‌గా రాయపురం సురేష్, అనంతారం గ్రామ సర్పంచ్‌గా నాగరాణి రాజలింగం, బాలంపల్లి గ్రామ సర్పంచ్‌గా కాశపాక శ్రీరామ్, బండసోమవారం గ్రామ సర్పంచ్‌గా కాటిక జంగయ్య, చందుపట్ల గ్రామ సర్పంచ్‌గా కంకల లలిత, భీమలకొండూరు గ్రామ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, గంగసాని పెల్లి గ్రామ సర్పంచ్‌గా బక్క సుమలత, గౌస్ నగర్ గ్రామ సర్పంచ్‌గా భూషబోయిన గీత, హనుమపురం గ్రామ సర్పంచ్‌గా నాగపురి సువర్ణ, కేసారం గ్రామ సర్పంచ్‌గా కమ్మగాని మనోహర, కూనూరు గ్రామ సర్పంచ్‌గా పాశం శివానంద్, మన్నేవారు పంపు గ్రామ సర్పంచ్‌గా బోయిని కళ పాండు, ముత్తిరెడ్డిగూడెం గ్రామ సర్పంచిగా రాంపల్లి కృష్ణ, ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్‌గా గంటె పాక హేమలత, నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా జక్కా రాఘువేందర్ రెడ్డి, నామత్పల్లి గ్రామ సర్పంచ్‌గా అతికం అరుణ, నందనం గ్రామ సర్పంచ్‌గా నాగెళ్లి గిరిజ రమేష్, పచ్చల్ల బోర్డు తండా గ్రామ సర్పంచ్‌గా బానోతు జ్యోతి, పెంచికల్పహాడ్ గ్రామ సర్పంచ్‌గా పన్నాల మల్లికార్జున్ రెడ్డి, రెడ్డినాయక్ తండా గ్రామ సర్పంచ్‌గా భూక్య సునీత, తెలివైన కుంట గ్రామ సర్పంచ్‌గా పడాల వెంకటేశ్వర్లు, సూరేపల్లి గ్రామ సర్పంచ్‌గా కోడూరి ధనమ్మ, తుక్కాపురం గ్రామ సర్పంచ్‌గా జనగాం పాండు, బస్వాపురం గ్రామ సర్పంచ్‌గా మచ్చ బిక్షపతి, తాజ్పూర్ గ్రామ సర్పంచ్‌గా ర్యాకల సంతోష్ శ్రీనివాస్, వీరవెల్లి సర్పంచ్‌గా తోటకూరి శంకరయ్య, వడాయిగూడెం గ్రామ సర్పంచ్‌గా నీల శిరీష ఓం ప్రకాష్, బొల్లెపల్లి గ్రామ సర్పంచ్‌గా గోధ రమాదేవి శ్రీనివాస్, జమ్మాపురం గ్రామ సర్పంచ్‌గా చిన్న బత్తిని లూథరయ్య, ఎర్రంబెల్లి గ్రామం సర్పంచ్‌గా గాదె యశోదలు సర్పంచులుగా గెలుపొందారు.

## మండలంలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం

**ప్రజాపక్షం/నిడమనూరు:** మండలంలో ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు.ఆదివారం మండలంలోని మొత్తం 29 గ్రామపంచాయతీలు 256 వార్డులు ఉండగా 36 వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన 220 వార్డులు 29 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి 29 గ్రామపంచాయతీలకు 83 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు, మండల కేంద్రం నిడమనూరు సర్పంచ్ గా ఎర్రబెల్లి అయితగోని మధు (కాంగ్రెస్ రెబల్), మారుపాక చిత్రం సంతోష్ కుమార్ (కాంగ్రెస్), బంటు వారి గూడెం గుండెబోయిన రజిత (కాంగ్రెస్), వెంకటాపురం సింగం రామలింగయ్య (కాంగ్రెస్ రెబల్) యర్రగూడెం లింగంపల్లి రవి (కాంగ్రెస్), ఊట్కూర్, నందికొండ వారిగూడెం తెరపాటి శంకరయ్య (కాంగ్రెస్),గుంటుపల్లి రూపని పుష్పలత, వేంపాడు బుర్రి స్వాతి (కాంగ్రెస్), వెంగన్నగూడెం సలాది నాగమణి (కాంగ్రెస్ రెబల్) , బొక్క మంతలపాడు ధర్మారపు వెంకన్న (కాంగ్రెస్), ముకుందాపురం సలి కంటి పద్మ సత్యం (కాంగ్రెస్), తుమ్మడం బుర్రి వెంకన్న, నారమ్మ గూడెం, ఇండ్ల కోటయ్య గూడెం పోకల కృష్ణ(కాంగ్రెస్ రెబల్), వడ్డెర గూడెం గోగుల నాగమణి (కాంగ్రెస్), పార్వతీపురం అంకతి రజిత (కాంగ్రెస్), వల్లభాపురం బొమ్మన బోయిన సత్యనారాయణ (కాంగ్రెస్) సూరేపల్లి, రాజన్న గూడెం, శాఖపురం ఉన్నం సూర్యనారాయ(టీఆర్ఎస్),బంకాపు రంఉన్నం చిన్న వెంకటేశ్వర్లు (రెబల్ కాంగ్రెస్) వెనిగం ఒట్టే లింగమ్మ (టిఆర్ఎస్), ముప్పారం ఆలంపల్లి రోజా కృష్ణ (కాంగ్రెస్), గుంటుక గూడెం గుడి గోపు సుగుణ లోహిత్ రెడ్డి (కాంగ్రెస్) సోమ వారి గూడెం చరక సంధ్య (కాంగ్రెస్), రేగులగ గుణ నాయక్ మార్ల గడ్డ క్యాంప్ ముత్యాల రాంబాబు(బిజెపి), ప్రత్యర్థులపై విజయం సాధించారు. అత్యధిక సీటును కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా పలుచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులపై కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలవడం కోసం మెరుపు.

## బిఆర్ఎస్ నుండి సస్పెండ్

**ప్రజాపక్షం/చండూరు:** ఈ నెల 11న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా పని చేస్తూ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి బిఆర్ఎస్ ఓటమికి కారణమైన వ్యక్తులను పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు బిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేసినట్లు బిఆర్ఎస్ బోడంగిపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి సత్తయ్య ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ నిర్ణయం మేరకు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వర్కాల సునంద భర్త శ్రావణ్ కుమార్‌ను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కాని దానికి విరుద్ధంగా పార్టీ నిర్ణయాన్ని దిక్కరించి పందుల లక్ష్మమ్మ భర్త భిక్షం , బొల్లెద్దు వెన్నెల భర్త శశిధర్ సర్పంచ్ వార్డు మెంబర్‌గా పందుల రమేష్, పందుల రాజు లు పార్టీ రెబల్‌గా పోటీ చేసి బిఆర్ఎస్ సర్పంచ్ ఓటమికి కారణం అయ్యారని తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వీరందరిని బిఆర్ఎస్ నుండి గ్రామ శాఖ నిర్ణయం మేరకు సస్పెండ్ చేయడం జరిగిందని కట్కూరి సత్తయ్య తెలిపారు.





## దంతూరు గ్రామ సర్పంచ్‌గా సువర్ణ రవీందర్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : స్థానిక సంస్థల ఎన్నికలలో పోచంపల్లి మండలం దంతూరు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గోరు గంటి సువర్ణ రవీందర్ 284 అత్యధిక మెజారిటీతో గెలిచారు. ఆదివారం హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో 8 వార్డులకు గాను ఐదు వార్డులు బిఆర్ఎస్, రెండు వార్డులు కాంగ్రెస్, ఒకటి ఏకగ్రీవం ఎన్నిక అయ్యాయి. ఇలా మిశ్రమ ఫలితాలు వచ్చినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధించడం విశేషం. కౌంటింగ్ కేంద్రం వద్ద ముందుగా వార్డుల లెక్కింపు చేసి ఫలితాలు వెల్లడించారు. గ్రామ ప్రజలు నూతనంగా సర్పంచిగా గెలుపు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : మండలంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 34 పంచాయతీలకు 3 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు స్థానాలు ఏకగ్రీవం కాగా 31 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించారు. మండలంలో మొత్తం 35657 ఓట్ల పోలింగ్ నమోదయ్యాయి. మండలంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు.

## ఆపద్బాంధవ్ ఫౌండేషన్ చేయూత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఫౌండేషన్ ఏర్పడిన నాటి నుంచి ఎంతోమంది పేదలకు ఆపదలో రక్తదానాలు చేయడంతో పాటు నిరుపేదలకు అన్నదానాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆపద్బాంధవ ఫౌండేషన్ ఫౌండర్ గణేష్ తెలిపారు.నల్లగొండలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రక్త కణాలు తగ్గి ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధుడికి రక్త కణాలు అవసరం అని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఫౌండేషన్ ఫౌండర్ పొట్టపంగ గణేష్ స్పందించి ఆదివారం ఫౌండేషన్ సభ్యులైన చిలక వెంకట్ ద్వారా వృద్ధుడికి చికిత్సకు అవసరమైన ఏ పాజిటివ్ బ్లడ్ తో పాటు రక్త కణాలను అందించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావలసినవారు తమ ఫౌండేషన్ సంప్రదిస్తే తక్షణమే రక్తం ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు.

## జూలూరు సర్పంచిగా అంజయ్య గౌడ్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : మండలంలోని 21 గ్రామపంచాయతీలలో ఆదివారం జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో 804 భారీ అత్యధిక మెజారిటీతో జూలూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా కాసుల అంజయ్య గౌడ్ విజయ ఢంకా విజయ ఢంకా మోగించారు. సమీప బిఆర్ఎస్ అభ్యర్థిపై సునాయాస విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్య కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పట్టణంలో ఆయన భారీ ర్యాలీ నిర్వహించి తన విజయానికి కారకులైన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## కనుముకుల గ్రామ సర్పంచ్‌గా చుక్క శోభ శంకరయ్య

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మండలం కనుముకుల గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ చుక్క శోభ శంకరయ్య సమీప అభ్యర్థి పై 92 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నిన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి చుక్క మంజులపై విజయం సాధించారు. మొత్తం మండల వ్యాప్తంగా కనుముక్కల గ్రామం కీలక గ్రామపంచాయతీ ముఖ్య ప్రజా ప్రతినిధుల గ్రామం కావడంతో ఫలితం పై ఉత్కంఠ రేకెత్తింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 3, బిఆర్ఎస్ 5 వార్డు సభ్యులు గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులకు మండల పార్టీ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు అభినందనలు తెలిపారు.



# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం

## సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె.నర్సింహ

**ప్రజాపక్షం/మునగాల:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు మూడు దశల ఎన్నికలు పూర్తిస్థాయి ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ రెండవ దశ జరుగుతున్న ఎన్నికల సరళిని మండలంలోని కలకోవ, మాధవరం, మునగాల మండల కేంద్రంలోని పోలింగ్ సరళిని పరిశీలించి మాట్లాడారు. మొదటి, రెండో విడతలలో ఫలితాలు ప్రకటించినప్పటికీ గెలిచిన అభ్యర్థులు, వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభయాత్రలు, డిజెల వంటి కార్యక్రమాలు పూర్తిగా నిషేదం ఉందని, నియమాలను అతిక్రమించే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రీయ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. శాంతియుత వాతావరణం నెలకొనడానికి ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఆయన వెంట పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




# తుర్కపల్లి గ్రామ అభివృద్ధికి సహకరిస్తా

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సోమల్ల వెంకటేష్ విజయోత్సవ జెండా ఎగురవేశారు. హోరాహోరీగా సాగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నా ప్రజాభిమానం, ప్రజా ఆశీర్వదంతో గెలుపొందిన నూతన పాలకవర్గం స్థానిక ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన నేపథ్యంలో సర్పంచ్ సోమల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, వార్డుమెంబర్లు బోయిని అరవింద్, కోట జాన్సన్, కసరబోయిన కవిత రాజమల్లేష్, షేక్ నజీర్‌లను అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలానికి, ముఖ్యంగా తుర్కపల్లి టౌన్ అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తమ విజయానికి సహకారం అందించి తుర్కపల్లి అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గానుగబండ, రంగాపురంలో ఎర్రజెండా ఎగరడం ఖాయం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలో గానుగబండ, రంగాపురం గ్రామాల్లో పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థులు, బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు అందుబాటులో ఉండే వారిని సిపిఐ అభ్యర్థులను, బిఆర్ఎస్ బలపర్చి వారి విజయానికి మనస్ఫూర్తిగా కృషి చేస్తుండటం వల్ల, వారు గెలవడం ఖాయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు వీరంరెడ్డి శంభిరెడ్డి లు అన్నారు. ఆదివారం గానుగబండ గ్రామంలో సిపిఐ, టిఆర్ఎస్ పార్టీల ఉమ్మడి జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. తెరాస, సిపిఐ ఐక్యత మున్ముందు కూడా ఉండాలని, కమ్యూనిస్టు పార్టీగెలిస్తేనే పేద ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. నీతి, నిజాయితీలతో కూడిన పాలన అందిస్తూ అవినీతి రహితంగా ఉంటూ గ్రామాలను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తారని అన్నారు. కడియాల పద్మ, కట్టా కళ్యాణి ల విజయానికి రెండు పార్టీల కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తెరాసా, కమ్యూనిస్టుల పార్టీల తరుపున పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొత్త సతీష్‌రెడ్డి, షేక్ సైదాహుస్సేన్, కొత్త రామకృష్ణారెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, పంగా గోవిందు, పోకల ఆంజనేయులు, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

**ప్రజాపక్షం/యాదాద్రి :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 17వ తేదీన పోలింగ్ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిశ్శబ్ద కాలం (Silence Period) అమలు అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో మూడవ విడత చౌటుప్పల్, నారాయణపూర్, అడ్డగూడూర్, మోత్కూర్, గుండాల, మోటకొండూర్ మండలంలో జరిగే ఎన్నికల సందర్భంగా ఈ నెల 17వ తేదీన పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో, పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం (Silence Period) అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 15వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి 17.12.2025 సాయంత్రం ఎన్నికలు పూర్తి అయ్యే వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది తెలిపిన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించిన్నట్లు తెలిపారు. ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# పెన్‌పహాడ్ మండలంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు వీరే

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామ పంచాయితీలకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో పెన్‌పహాడ్ మండలంలో విజయం సాధించిన ఆయా గ్రామ సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నసీతారాం తండ బానోత్ చందులాల్ (కాంగ్రెస్), జల్మాలకుంట భూక్య జామ (కాంగ్రెస్), గూడెపుకుంట తండ గుగులోతు లచ్చిరాం (కాంగ్రెస్), ధర్మాపురం దొంగరి దివ్య (బిఆర్ఎస్), న్యూబంజారా హిల్స్ తండ ధరావత్ కవిత (కాంగ్రెస్), మెగ్య తండ భూక్యా రాజు (కాంగ్రెస్), నాగులపాడు సంకలమద్ది నిరంజన్ రెడ్డి (బిఆర్ఎస్), చిన్నగారెకుంటతండ బానోత్ సరిత (కాంగ్రెస్), మాచారం ఇటికాల శ్రీనివాస్ (కాంగ్రెస్), అన్నారం బ్రిడ్జి సుందరి రామారావు (బిజెపి), దుబ్బతండ జేతూనాయక్ (బిఆర్ఎస్), తంగెళ్ళ గూడెం పందుల వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), నారాయణగూడెం నాతాల నాగరాణి (బిఆర్ఎస్), మహ్మదాపురం వెల్పుల మౌనిక (కాంగ్రెస్), మోర్సకుంటతండ భూక్యా లింగమ్మ (కాంగ్రెస్), పెన్‌పహాడ్ ఒగ్గు రవి (కాంగ్రెస్), రంగయ్యగూడెం తొగరు విజయలక్ష్మి (స్వతంత్ర), పొట్లపాడు మేకపోతుల చినలింగయ్య (కాంగ్రెస్), అన్నారం(ఎన్) ముత్తినేని శ్రీనివాస్ (కాంగ్రెస్), దూపాడు నన్నెపంగ కమలమ్మ (కాంగ్రెస్), సింగారెడ్డిపాలెం ఒగ్గు కిరణ్ (స్వతంత్ర), దోసపాడు వలపట్ల సైదమ్మ (బిఆర్ఎస్), చీదెళ్ల వరికల్లు పద్మ (కాంగ్రెస్), గాజుల మల్కాపురం నాతాల వెంకటరెడ్డి (కాంగ్రెస్), చెట్లముకుందాపురం పొనుగోటి నరేందర్ (కాంగ్రెస్), అనాజీపురం అనుములపూరి నాగయ్య (కాంగ్రెస్).

# సాగర్‌లో ప్రముఖుల సందడి



**ప్రజాపక్షం/నందికొండ** : నాగార్జునసాగర్‌లో రెండు రోజులుగా ప్రముఖుల సందడి నెలకొంది. నాగార్జునసాగర్ ఏ పీ ఆర్ జె సి లో శని, ఆదివారాలలో కళాశాల స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ఈ కళాశాలలో 1975నుండి2025 వరకు చదువుకున్న విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరవటంతోvనాగార్జునసాగర్ ప్రముఖులతో కళకళలాడింది . ఈ కళాశాలలో చదువుకొని ఐఏఎస్,ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ఉన్నత పదవుల్లో ఉన్న వారందరూ స్వర్ణోత్సవాలకు హాజరు కావడంతో నాగార్జునసాగర్ లో ఉన్నత స్థాయి అధికారుల సందడి నెలకొంది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు ఆదివారం నాగార్జునసాగర్ కు చేరుకొని ఈ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం హిల్ కాలనీలోని తెలంగాణ టూరిజం విజయ విహార్ గెస్ట్ హౌస్ లో కొద్దిసేపు గడిపారు. సాగర్ కి వచ్చిన వారిలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తుకారాంజి, రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి కళాశాల సర్వోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బుద్ధవనాన్ని తన సహచర తరగతి మిత్రులతో కలిసి సందర్శించారు. వీరికి బుద్ధవనం అధికారులు శాసన,రవిచంద్రలు బుద్ధవనం విశేషాలను తెలియజేసి బుద్ధవనం కందువాలతో, బ్రోచర్లతో సత్కరించారు.

# టికెట్లకు బదులు తెల్లచీటి మీద రాసిచ్చిన మనోజ్ థియేటర్ టికెట్ కౌంటర్...

## మేనేజర్‌ను వివరణ కోరగా ఇలానే చేస్తామని సమాధానం

## థియేటర్ క్యాంటీన్‌లో అధిక రేట్లకు స్నాక్స్ విక్రయిస్తున్నా పట్టించుకోని సంబంధిత అధికారులు





**ప్రజాపక్షం/దేవరకొండ;** సినిమా అనేది వినోదం కోసం మానసిక ఉల్లాసం కోసం ఉండాలి కానీ సగటు మనిషి జేబులకు చిల్లులు పడేలా ఉండకూడదని మధ్య తరగతి కుటుంబం మొత్తం సినిమాకి వెళ్ళి చూడాలంటే అధికంగా పెంచిన టికెట్ల ధరలు, క్యాంటీన్‌లో స్నాక్స్ రేట్లతో ఆర్థికంగా భారం పడుతుందని సినిమా అభిమానులు అంటున్నారు. దేవరకొండ పట్టణంలోని ఏషియన్ మూవీస్ మనోజ్ థియేటర్‌లో ఇటీవల విడుదలైన అఖండ2 సినిమా కు వచ్చిన ప్రేక్షకులకు ఆర్థిక భారం పెంచుతున్నాయని అన్నారు. అంతే కాకుండా కొన్ని సమయాల్లో టికెట్లకు బదులు తెల్లచిట్టిపై టికెట్ల రేట్లు, సీట్ నెంబర్లు రాసి ఇస్తున్నారని, ఇలా చేస్తే ఏషియన్ మూవి సంస్థకు, డిస్ట్రిబ్యూటర్‌కు కూడా ఆర్థికంగా నష్టం జరుగుతుందని అన్నారు. క్యాంటీన్‌లో అధిక ధరలకు స్నాక్స్ విక్రయిస్తూ ప్రేక్షకులకు ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి థియేటర్లో జరిగే మోసాలను పరిశీలించి సినిమా అభిమానులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

టికెట్ల అధిక రేట్ల విషయంపై టికెట్లకు బదులు తెల్ల చిటిపై రాసి ఇవ్వడం ఏంటి అని క్రైమ్ మిర్రర్ పత్రిక విలేకరి వివరణ అడగగా మనోజ్ థియేటర్ మేనేజర్ చాలా దురుసుగా సమాధానం ఇచ్చి మేము మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని, ఇప్పటివరకు చాలా మంది న్యూస్ పేపర్ వాళ్లను చూశామని మీ ఇష్టం వచ్చినట్లు రాసుకోండి అని సమాధానం ఇస్తున్నాడని సినిమాకి ప్రేక్షకులు వస్తేనే థియేటర్లు నడుస్తాయన్న విషయం మరిచి సినిమా అభిమానుల కోసం పనిచేయాల్సిన మేనేజర్ ఇలా మాట్లాడడం సబబు కాదని సిని అభిమానులు అంటున్నారు.

# ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ మేలు

## ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/గుండాల:** కాంగ్రెస్ ప్రజా పాలనలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని, రాష్ట్ర ప్రజలందరికి ప్రజా పాలనలో సంక్షేమ ఫలా లు అందుతాయని ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య అన్నా రు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని బండకొత్తపల్లి, వస్తాకొండూరు, పెద్దపడిశాల, వంగాల, అంబాల, పాచిళ్ల, సుద్దాల, నూనెగూడెం, గంగాపురం గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటి చైర్మన్ నూనెముంతల వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బిక్షం, మాజీ ఎంపిపి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి పాల్గొన్నారు.

